# MASTER C.V.V.

***B.R.T.R. Yoga Samacharam No. 5-07***
Editor : ***P.S.R. Sarma***
Associate Editors :
***R. Krishna Murthy, J. Narayana Murthy***

## CONTENTS

బహిరంగ లేఖ ............................................... 2
సాధనలో స్థిర ఆసనము అవసరమా? ...................... 5
యోగ సమావేశములు ..................................... 10
ఒక సాధక మిత్రురాలి అంతరంగ తరంగము ............ 11
వాసవీనగర్ యోగా సెంటర్, విజయవాడ ................ 15
థియరీ నోట్సు .............................................. 18
Practice ........................................................ 28
Appeal .......................................................... 34
ఆహ్వానపత్రిక ............................................... 37
యోగ న్యూస్ లెటర్ నెం. 2 ............................... 40
M.T.A. Letters ................................................ 44

**B.R.T.R. YOGA SAMACHARA KENDRAM**
5-63, R.M.S.Colony, **Tadepalli - 522 501.**
Phone : 08645 - 273740, Cell : 9849530824



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 1

## EDITORIAL

శ్రీ షణ్ముగం గారికి బహిరంగ లేఖ (వారి న్యూస్ లెటర్ నెం.2కు నా ఆవేదన)

లోటస్ కాంగ్రిగేషన్ ఆహ్వాన పత్రికతో జతపరచి పంపిన న్యూస్ లెటర్ చదువగా అందులో మీరు కనబరచిన మీ ఆందోళన ఆవేదన అర్ధమయినది. మీరు ఈ యోగములో మహారధులవలె ముందుండి మార్గదర్శకత్వము నెరపుచున్నారు. ఈ యోగమునకు ముఖ్య కేంద్రమైన కుంభకోణములో ఉండి ఎంతోమంది సాధక మిత్రులకు గైడ్‌గా పని చేయుచున్నారు. మీకు, మీ శిష్య బృందమునకు ఈ యోగసాధనలో మంచి అనుభవములు కలవని దూరముగానున్న మాబోటి తోటి సాధకులు అభిప్రాయపడుచున్నాము. అదే విధముగా మాస్టర్ సి.వి.వి. BRTR యోగ సమాచారం 4-07 పత్రికలో 25, 25 పేజీలలో మీరు మీ మిత్రులు కలిసి యోగసాధన చేసుకున్నప్పుడు సాధకులందరికి చాలా heavy working జరిగినట్లుగా వ్రాసుకొనినారు. అంతలోనే ఆ ఆనందము పోయి నిర్వేదముతో మీరు మీ న్యూస్‌లెటరు నెం.2లో వ్యక్తపరచుట మీలాంటి మహారధులకు పనికిరాదు.

మీరు ఆ విధముగా యోగము యొక్క క్రియా విధానమును

శంకించుట ఇతర సాధక మిత్రులను నిరుత్సాహపరచి మన యోగసాధన ఎందుకూ ఉపయోగపడదు అని నిర్ధారించుకొనుటకు అవకాశము ఇచ్చుచున్నది. మీరు మీ స్థాయికి తగినట్లుగా వ్యవహరించలేదేమో అనిపిస్తున్నది. మీరు నాయకత్వ లక్షణముతో యోగమును సర్వసైన్యాధ్యక్షుని వలె అందరిని ఉత్తేజపరచే విధముగా మాట్లాడి సహ సాధకులకు ఉత్ప్రేరకముగా ఉండవలసినది పోయి దింపుడు కళ్ళెం ఆశగా నిరుత్సాహ పరచునవిగా ఉండకూడదు. మీరు వ్యక్తపరచిన ఆవేదన క్షణికమైనదిగా భావించుచున్నాను. మాస్టర్ సి.వి.వి. గారు మన అందరినీ ఉద్ధరించుటకు ప్రస్తుత పరిణామ క్రమము దాని దోవన అది సాగుచుండగనే సమాంతరముగాతన నూతన ప్రణాళికను సరాసరి పనిచేయుటకు ఆదిపరబ్రహ్మమే ఒక రూపమును తీసుకొని మన మధ్యకు వచ్చి మనకు ఆ పవిత్ర పద్ధతిని అందించినట్లుగా చెప్పుకొనుచుండగా ఆయనను పరిణామక్రమములో మహాత్ముల స్థాయికి ఎదిగినవాడినిగా దిగజార్చుట బాగుగా లేదు.

మీ ఆవేదనలోని ఈ క్రింది విషయములను విపులముగా వ్రాయుట కుదరదు కాబట్టి వీటిని విపులముగా విశదీకరించు కొనుటకు రాబోవు లోటస్ కాంగ్రిగేషను ఉపయోగించుకొనుటకు మీరు అనుమతించుదురని ఆశిస్తున్నాను.

1) డైరెక్టు గైడెన్సు అంటే ఏమిటి? అది ఎట్లా ఉంటుంది.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 2

దానిని సమీకరించుకొనుటకు పద్ధతులు ఏమిటి?

2) మీరు కోరినట్లుగా వేరొక మహాత్మ మన అందరిమధ్యకు రావలసిన అవసరము ఉన్నదా?

3) పరబ్రహ్మము ఒక రూపము తీసుకొని ప్రవేశపెట్టిన ప్రణాళికను తప్పుపట్టి ఆయనకు సూచనలు చేయుట ఎంతవరకు సమంజసము?

4) ఈ యోగము లక్ష్యమును నెరవేర్చుటకు సిద్ధులు అవసరమా?

5) మనము యోగసాధన ఎట్లా చేసుకోవాలి?

6) పురోగతిని గమనించుట ఎట్లా?

నాకు పై విషయముల మీద స్థిర అభిప్రాయములు కలవు. మీరు అనుమతించిన యోగ మిత్రులతో లోటస్ కాంగ్రిగేషను సమావేశములలో నా భావములను పంచుకొనగలవాడను.

– జానపాటి నారాయణమూర్తి

1-9-2007

– ఎడిటరు

## సాధనలో స్థిర ఆసనము అవసరమా?

మన యోగ సాధనా ప్రక్రియ అనగా మనము ఒక నామము లేక ఒక సంకల్పమును ఉచ్చరించి, నమస్కరించి, మనకు వెసులుబాటు అయిన ఏదో ఒక భంగిమలోనో సాధారణముగా రెండుచేతులు మోకాళ్ళ మీద పెట్టి కూర్చును భంగిమలో కూర్చుని మనలో జరుగు మార్పులను గమనించమని చెబుతారు. మనలోనికి గమనించుటకు స్థూల శరీరమును చలనము లేకుండా ఉంచుట అవసరమా? ఇది మన ప్రశ్న. మనలోనికి గమనించుట అనగా మన మనస్సు చేయు విన్యాశములను గమనించుట. మనస్సు అనగా ఆలోచనల ఆవరణ.మనసు చిత్తరువుల ఆదరువు. వాటి కదలికల ప్రకంపనల ప్రసార మాద్యమము. మనస్సు నుండి అలలు అలలుగా ఆలోచనలు, చిత్ర విచిత్రములుగా చిత్తరువులు రూపుదిద్దుకొను ప్రక్రియ పుంఖాను పుంఖములుగా వచ్చుచునే యుండును. వీటివలన మన మనస్సు నందు గుప్తముగా గల శాఖల వెలుగులను, వాటి ఉత్పత్తులను గమనించుట చాలా కష్టము. ఆ శాఖా మూలములు ఇచ్చు సూచనలను, శబ్ద తరంగములను, ఆజ్ఞలను గమనించవలెనన్న మనస్సు స్థిరముగా వుండుట అవసరము. లేక మన గమనిక శక్తితో ఆలోచనల వేగమును మన గమనిక వేగమును సమస్థితికి తెచ్చిన వీలగును. అట్టి పరిస్థితులలో మనస్సుకు లోతట్టు స్థితులను గ్రహించ గలము.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 3

మన శరీరము మన మనస్సు ఆవరణలోగల ఘనీభవించిన స్థితి. (నీటి పాత్రలో గడ్డకట్టిన మంచుముక్క లాగ) మనము సాధన సమయములో స్థూల శరీరమును కదలించుట ఎట్టిదో తెలియవలెనన్న నీటిలోనిగడ్డ కట్టిన మంచుముక్కతో పరిశీలించ వచ్చును. మంచుముక్క (శరీర జ్ఞానము) ప్రవాహ అడుగును గమనించుచున్నది. (ప్రవాహము అనగా ఆలోచనలతో కదిలే మనస్సు). దాని నిమిత్తము మంచుముక్క ప్రవాహముతో పాటు ప్రయాణించుచూ క్రింది భాగమును గమనించుచున్నది. ప్రవాహ వేగము తనవేగము సమానము అయినప్పుడు ప్రవాహము క్రింది స్థితిని గమనించుట జరుగును. ఈ ప్రయత్నములో మంచు ముక్క ప్రవాహ వేగముతో పయనించుచు తన సొంత కదలికలతో ప్రవాహనీటిని కదిలించుట వలన ఖచ్చితముగా తన చుట్టూరా దృశ్యగ్రాహ్యము కాని స్థితి ఏర్పడును.

స్థూలమును మన స్వప్రయత్నముతో చేయు కదలికలు మన గ్రాహ్యస్థితిని మరల మరల స్థూలస్థితి యొక్క గ్రాహ్యస్థితికి చేర్చును. ఇది అంతర్ దశలలో జరుగు మార్పులను గమనించుటకు అభ్యంతరకరము. స్థూలస్థితికి అంతర్ స్థితులకు మధ్యనగల యాస్ట్రల్ లెవల్ మరియు మెంటల్ లెవల్స్ రూప స్థితులుగా ఘనీభవించుట వలన వాటిక్రింద భాగమున లేక వాటికంటే సూక్ష్మముగానున్న స్థితులను గమనించుట కుదరదు. మురికినీటి ప్రవాహములో ఎంత ప్రయత్నము చేసినను

అట్టడుగు భాగమును గమనించుట కుదరదు. అందువలన వాటిని ప్రక్షాళన చేసి ఒలిడియర్‌గా మార్చవలెను. అప్పుడు మన గ్రాహ్యస్థితులు ఆక్సిడియరు అయి (చొచ్చుకొనిపోయి) అంతర్ దశా దర్శనము అగును. అందువలన మహాపరనిర్వాణ దశకంటే సూక్ష్మస్థితి అయిన ఆత్మస్థితిని తెలుసుకొనవలెనన్న మధ్యగల దశలను ప్రక్షాళనము చేయుట అవసరము. ఇది జరుగుట కష్టతరమైన విషయము. స్థూలము ప్రమేయముతో జరుగుట అసాధ్యము.

అందువలననే మన యోగ ప్రక్రియలో ప్రక్షాళన కార్యక్రమము చేయు బాధ్యతను మాస్టర్ సి.వి.వి. ప్రిన్సిపుల్ చేపట్టినది. ఈ కార్యక్రమమును చేయుటకు ప్రిన్సిపుల్ మహాపరనిర్వాణ కంటే అంతరముగానున్న పూర్ణ ప్రమాణము నుండి జరుగును. సిస్టమ్‌లోని అన్ని దశలను ప్రక్షాళన చేయు కార్యక్రమము సాధకుని సంకల్పమునకు ప్రిన్సిపుల్ ప్రతిస్పందించుట మీద ఆధారపడి వున్నది. అందువలననే హయ్యర్ లెవల్సు నుండి జరుగును. మన యోగములో అంతయు శ్రీవారి కృపాకటాక్షములతో జరుగును. మనలో పనిచేయుచున్న ప్రిన్సిపుల్ మన శరీరమును మనస్సును ఆత్మను తన అధీనములోనికి తీసుకొనును. అందువలన ప్రక్రియ జరిగినప్పుడు మన శరీరము మనస్సు మన అధీనములో నుండవు.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 4

మనము స్వ ఇచ్ఛతో శరీరమును కానీ, మనస్సును కానీ ఆజ్ఞాపించి పనిచేయించలేము. అట్టి స్థితి అనుభవములోనికి వచ్చును. మనకు తెలిసిన స్థూలములో, మనస్సులో ఈ ప్రక్రియ జరుగుచున్నప్పుడు మన అంతర్ దశలలో మాస్టర్సు వ్యూ పని చేయుచున్నదని మనము గ్రహించవలయును. ఇలాంటి స్థితి మనకు అనుభవమునకు రావలయును. అప్పుడు జరుగు శారీరక చలనములు మనస్సును కల్లోలపరచని విధముగా వుండును. అవి మన స్థూల స్థితికి అవగాహనకు రావు. మన స్థూల స్థితికి అవగాహనకు వచ్చు శారీరక కదలికలు మనం గమనించు స్థితికి అభ్యంతరకరములు. పైనించి క్రిందకు పని చేయునప్పుడు గల వర్కింగ్‌కు సాధారణ వర్కింగుకు గల తేడాను అనుభవమున మాత్రమే గ్రహించగలము.

అదే విధముగా మనము సాధన చేయుచున్నప్పుడు మనము మన శరీరములోని అంతర్ దశలలో జరుగు వర్కింగ్‌ను గమనించుచుండగా బాహ్య ప్రపంచ అవసరము నిమిత్తము ఆసనము నుండి లేచి, ఆ పనిని పూర్తి చేసుకొని మరల సాధనలో నమస్కారముతో గమనించు స్థితితో మొదలుపెట్టగనే ఇంతకు ముందు జరుగు వర్కింగ్ కొనసాగుచున్న అనుభవము కూడా కలుగును. అనగా మనము లేవకముందు జరుగు వర్కింగ్ లేచిన తరువాత, మరల కూర్చొను వరకు, ఆ తరువాత కూడా జరుగుచునే ఉన్నది. కానీ మనము ఇతర పనిచేయుటకు లేచిన

తరువాత గమనించుట లేదు. మరల కూర్చునినప్పుడు మాత్రమే గమనించితిమని అర్ధము. అప్పుడు కూడా మనలోని ప్రిన్సిపుల్ తన పని తాను చేసుకొని పోవుచున్నదని అర్ధము.

మాస్టర్ ప్రిన్సిపుల్ మనలో పనిచేయుచున్నప్పుడు మన శరీరము, మనస్సు, ఆత్మ ఆ ప్రిన్సిపుల్ అధీనములో ఉండును. ఈ విషయమును గమనించుట ముఖ్యము.

స్థిర ఆసనము వలన మన నుండి వచ్చు ఆటంకములను అధికమించవచ్చును. స్థిర ఆసనము ప్రాక్టీస్‌కు సహాయకారి అని అనుటలో సందేహము లేదు. మనకు తెలిసి చేయు కదలికలు మన ఆత్మస్థితి యొక్క ప్రక్షాళన కార్యక్రమములోని వివిధ పద్ధతులు అయిన prolong, order, libbing, telescope, telegram, sideways, throws మొదలగు కార్యక్రమముల పనితనమును పలుచబడునట్లు చేయుటకు సహకరించును.

స్థిర ఆసనము అవసరము. Master Principle అధికతర పూర్ణప్రమాణ స్థితుల నుండి పనిచేయునప్పుడు ఆ ఫోర్సుకు ఏవియును అభ్యంతరకరములు కావు.

– జె.నారాయణమూర్తి.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 5

## యోగ సమావేశములు

### వివిధ సందర్భములలో వివిధ ప్రదేశములలో జరిగిన ప్రార్థనా సమావేశములు

### మాచర్ల

ది.4-8-2007న మాస్టర్ సి.వి.వి.గారి జన్మదినమును మాచర్ల 13వ వార్డులోని యోగమిత్రులు శ్రీ రెడ్డి నాగేశ్వరరావు వారి శ్రీమతి శివకుమారి గార్ల ఆధ్వర్యంలో ఉదయం 6-00 గంటలకు జనరల్ ప్రాక్టీసుతో ప్రారంభమయినది. ఈ కార్యక్రమమునకు చినకాకాని నుంచి కొత్త రామకోటయ్య గారి కుమారుడు శ్రీ సూర్యం గారు, పిడుగురాళ్ళ నుంచి శ్రీ జె.నారాయణమూర్తి గారు వారి సతీమణి, శ్రీ ఎం. వెంకటేశ్వర్లు గారు, మారెళ్ళ భారతి, W/o. నాగరాజు గారు హైదరాబాదు నుండి యోగ మిత్రులు శ్రీ పి. వెంకటేశ్వర్లు A.E. APGENCO శ్రీ వి. పట్టాభిరామిరెడ్డి వ్యవసాయ శాఖ బాపట్ల ప్రొఫెసర్‌గారు మరియు రెంటచింతల నుండి శ్రీ నాళం నరసింహారావు గారు, శ్రీ పి. నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు. ఉదయం 6-00 గం॥ జనరల్ ప్రాక్టీస్ అనంతరం టిఫిన్ చేసి తరువాత అందరినీ ఒక్కొక్కరు పరిచయం చేయడం జరిగింది. 10-30 కు మరల ప్రాక్టీసు చేయడమైనది.

శ్రీ కొత్త సూర్యం గారు వారి నాన్నగారితో తిరగటం వలన వారి నుంచి నేర్చుకొనిన కొన్ని అనుభవాలను చెప్పటం సభను రంజింపచేసినవి. భోజనాల అనంతరం శ్రీ వి. పట్టాభిరామిరెడ్డి

గారి నుండి వారి అనుభవాలతోపాటు సీ.సా. గారితో కలిసి మాస్టర్ గారి డైరెక్ట్ మీడియంను కలిసి వారి భాషణముతో వారి అనుభవాలు రికార్డ్ చేసినట్లు అవి పదిలంగా ఉన్నట్లు చెప్పి మమ్మలను చాలా ఆనందపరచినారు. శ్రీ జె.నారాయణ మూర్తి గారు గాలి బాలసుందరం గారిచే తెనిగింపబడిన మాస్టర్ సి.వి.వి.గారి జాతకాన్ని గురించిన విషయాలు చదివి వినిపించి నారు. శ్రీ పి. వెంకటేశ్వర్లు గారు వారి జీవితంలో జరిగిన సంఘటనలు చెప్పడం జరిగింది. అనంతరం యోగ మిత్రులకు దాసరి శ్రీదేవి మాస్టర్ సి.వి.వి.గారి కార్డ్ సైజు ఫొటో పంచి సాధకుల ఆశీస్సులందిరి స్థానిక యోగమిత్రులు శ్రీ విజయారెడ్డి, శ్రీ అబ్దుల్ రహీం, ముప్పవరపు అన్నపూర్ణ, W/o. కాశీ విశ్వనాధం, సరస్వతమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

సాయంత్రం 6-00 గంIIల ప్రాక్టీసు అనంతరం వచ్చిన వారికి టిఫిన్ అందించి సభను జయప్రదం చేశారు.

- ఉల్లి రామసుబ్బయ్య

## ఒక సాధక మిత్రురాలి అంతరంగ తరంగము

ఇది సాయంత్రం జనరల్ ప్రేయర్ తర్వాత మాస్టర్ గ్రేస్‌తో వచ్చిన సందేశము.

యోగ ఒక ప్రక్రియ. యోగ దైనందిన జీవితం ఆదర్శ ప్రాయం కావాలి. సంకల్పిత జీవితం కావాలి. పూర్వ ప్రజ్ఞ పని చేయును ఆ వ్యక్తిలో. కొంత సైన్సు సూత్రములను అనుసరిస్తూ,



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 6

పూర్వ సూక్తులకు విలువనిస్తూ దైనందిన జీవితమును గడపాలి. పారమార్థికతను తన జీవన లక్ష్యముగ తాను ఒక ప్రయోజనము కొరకై (భగవంతుని నిర్దేశమైన) జన్మమును పొందిన వ్యక్తిగ భగవత్ అర్పితముగ కర్మలను నెరవేర్చుతూ జీవితమును గడుపవలెను. సంసార చక్రములో బంధింపబడకూడదు. అది ఒక ధర్మముగ నెరవేర్చవలెను.

యోగిని విమలమ్మ

......

వరంగల్లు మాస్టరు సి.వి.వి. యోగ క్షేత్రములో "మేకాల్" యోగ సమావేశములు మే 29, 30, 31 తేదీలలో జరిగినవి 29-5-2007 ఉదయం 6 గం. ప్రార్థనతో సమావేశములు ప్రారంభమైనవి. రెండవ రోజు 30వ తేదీ ఇ.కె. ట్రస్టు గౌరవాధ్యక్షులు శ్రీమాన్ ఎక్కిరాల అనంత కృష్ణగారు ప్రార్థనలకు హాజరు అయినారు. వారు మధ్యాహ్నం మెరిడియన్ ప్రేయరు అనంతరము 'గురు విశిష్టత'ను గురించి చాలా చక్కని హృదయరంజక సందేశమును అందించినారు. సాయంత్రము ప్రార్థనల అనంతరం శ్రీ అనంత కృష్ణగారిని సన్మానించడం జరిగినది. 31వ తేదీనాడు ప్రార్థనా కార్యక్రమములు త్రికాల ములో జరిగినవి. ఈ ప్రార్థనా సమావేశములలో మాస్టర్స్ నేమ్ ప్రాక్టీసు చేయడం జరిగినది. సాయంత్రం సమయంలో Heeling Prayer ప్రపంచ శాంతి ప్రేయర్ చేయించినారు. తదుపరి

1-6-2007 మరియు 2-6-2007 తేదీలలో కూడా యోగమిత్రులు యోగక్షేత్రములోనే ప్రార్థనలు కొనసాగించడం జరిగినది. ఈ రెండు రోజులు శ్రీ దామరాజు హన్మంతరావు గారి దంపతుల 50వ వివాహ మహోత్సవములు జరుపు కొనినారు. ది. 2-6-2007 గురుదేవులు శ్రీ డి.వి.హెచ్ గారి దంపతులు వారి కుటుంబ సభ్యులందరు కలిసి యోగక్షేత్రములో ఆనంద వివాహ స్వర్ణోత్సవం వేడుకలు జరిపినారు. ఈ 5 రోజుల సత్యయోగ సాధకుల అందరు పాల్గొని యోగసాధనతో పాటు వివాహ మహోత్సవ వేడుకల ఆనందములో మైమరచి మాస్టరుగారి కృపకు అధికోధికముగా పొంది సంతోషముతో పరవశించినారు.

- టి.యస్.శాస్త్రి

## పిడుగురాళ్ళ

ది.30-8-2007

మాస్టర్ గారి జన్మదిన సందర్భంగా పిడుగురాళ్ళ యోగ స్కూలులో ఆగస్టు 28, 29 తేదీలలో, యోగ ప్రార్థనా సమావేశములు జరిగెను. రామగుండం, గుంటూరు, విజయవాడ, నర్సరావుపేట, హైదరాబాద్ నగరముల నుండి వచ్చిన సాధకులు ఈ సమావేశములో పాల్గొనిరి. ఈ రెండు రోజులలో ప్రతిరోజు ఉదయం 2 గం॥లు, మధ్యాహ్నము 4-00 గం॥ల నుండి 5-00 గం॥ల వరకు, సాయంత్రం 7-30 గం॥ల నుండి 9-00 గం॥ కోర్సులు, ప్రత్యేక ప్రార్థనలలో



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 7



జానకిరామశర్మ గారిని సత్కరిస్తున్న యోగ స్కూలు సెక్రటరీ జె.నారాయణమూర్తి

షుమారు 70 మంది సాధకులు పాలుపంచుకొనిరి. ఈ సమావేశములలో ధనిష్ఠ ప్రేయర్, ఫుల్ మూన్ కోర్సు మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్సు, సెవెన్ ఎడ్జస్ట్‌మెంట్స్, 13 ప్లానెటరి ఫోర్సెస్, ఫారిన్‌మేటర్ ఇవేపొరేషన్ కొరకు ప్రత్యేక ప్రార్థనలు జరిగెను. పిడుగురాళ్ళ యోగస్కూలు సంస్థాపకులు మారెళ్ల బసవ శేషగిరిరావు గారి జన్మ శతాబ్ది సందర్భముగా 28వ తేదీ 11.00 గం॥లకు ఒక ప్రత్యేక కార్యక్రమము నిర్వహించబడెను. ఇందు వారి వద్ద ఇనిషియేషన్ తీసికొని సాధన కొనసాగించుచున్న సాధకులు పాల్గొనిరి. వీరిలో వయోవృద్ధులు (87 సం॥), 67 సం॥లు శ్రద్ధగా సాధన చేయుచున్న శ్రీ కొలవాసి జానకిరామశర్మ గారు 'మాస్టర్ యం.బి.యస్. శతాబ్ది స్మారిక'ను ఆవిష్కరించిరి. పిడుగురాళ్ళ యోగమిత్ర మండలి వారు వీరిని నూతన వస్త్రములతో సన్మానించిరి. అనంతరము పుస్తకములు సాధకులం దరకు పంచిపెట్టబడెను. 29వ తేదీ సాయంత్రం ప్రార్థనల అనంతరము 'శాంతి' ప్రార్థనతో ఈ యోగసమావేశము సుసంపన్నమయ్యెను. - సెక్రటరి, పిడుగురాళ్ళ యోగ స్కూలు.

## వాసవీనగర్ యోగా సెంటర్, విజయవాడ

ఈ యోగా సెంటరు శ్రీ పాంచాలపురం పురుషోత్తం గారి ఇంటిలో 1985లో స్థాపించటం జరిగినది. అప్పటినుండి ఇప్పటివరకూ ఉదయం 6 గంటలకు, తిరిగి సాయంత్రం 6 గంటలకు, శ్రీ పురుషోత్తం గారు, శ్రీమతి ఆదిలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ప్రేయర్స్ జరుగుతున్నాయి.

శ్రీ పురుషోత్తం గారు గవర్నమెంటు డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్‌గా చేసి రిటైరైనారు. మాస్టర్ ఇ.కె.గారి అనుంగు శిష్యులలో ఒకరు. 1955లో విజయదశమి నాడు మాస్టర్ ఇ.కె.గారి ద్వారా ఈ యోగంలోకి ప్రవేశించి, ఆ తర్వాత గురు దేవులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారి దత్త పుత్రిక శ్రీమతి కల్పవల్లి గారి దగ్గర ఈ యోగసాధన సాగించారు. ఈయనకు శ్రీ కొత్తా రామకోటయ్య తాతయ్య గారితో కూడా సాన్నిహిత్యం వున్నది.

ఆదివారం, సెలవు దినాలలో ఉదయం, సాయంత్రం ప్రేయర్స్‌లో సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొనటం ఈ సెంటర్ ప్రత్యేకత. ఆ రోజులలో ప్రేయరు అనంతరం సత్సంగం జరుగుతుంది. మాస్టర్ యోగా అనుబంధిత ప్రవచనములు, పుస్తక పఠనాలు జరుగుతాయి. శ్రీ పురుషోత్తం గారు యోగాన్ని గురించి, యోగసాధన గురించి మాస్టర్ సి.వి.వి.గారి జీవిత విశేషాల గురించి, మీడియమ్స్ గురించి తన యోగానుభవాలను



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 8

మేళవించి సాధకులకు వివరించడం, యోగానికి సంబంధించిన పుస్తకాల్లో నుండి ముఖ్య విషయాలను చదివి వినిపించడం జరుగుతుంటుంది.

యోగాన్ని గురించి, తమ జీవిత సమస్యల గురించి అనేక సంశయాలతో సత్సంగానికి వచ్చిన సాధకులు, శ్రీ పురుషోత్తం గారి ప్రవచనానంతరం, తమ సంశయాలను వెల్లడించకుండానే సమాధానాలు దొరికాయనడం ఈ సత్సంగాలలోని ఒక విశేషం.

ఈ సంస్థ 2003లో రిజిష్టరు చేయబడినది. అదివరకు సభ్యుల వరకూ మాత్రమే పరిమితమైన మేకాల్ డే ప్రార్థనా సమావేశాలను, 2002 నుండి విశాలమైన శ్రీ నల్లూరి సత్యనా రాయణ మున్సిపల్ పార్క్‌లోని యోగా - ధ్యాన మందిరంలో సభ్యులు, సన్నిహితులు, బంధువులు, నగరంలోని అనేక ఇతర ఆధ్యాత్మిక జిజ్ఞాసాపరులందరినీ ఆహ్వానించి, పెద్ద ఎత్తున జరపటం ప్రారంభమైనది.

వాసవీనగర్, మాస్టర్ సి.వి.వి. యోగా సెంటర్, విజయ వాడ ఆధ్వర్యంలో మేకాల్ డే ప్రార్థనా సమావేశములు, స్థానిక న్యూ పోస్టల్ కాలనీ, పటమటలోని శ్రీ నల్లూరి సత్యనారాయణ మున్సిపల్ పార్కులోని యోగా-ధ్యాన మందిరములో ఘనంగా జరిగాయి.

యిప్పటిలాగానే ఈ ఏడాది కూడా ది.29-5-2007 మేకాల్ డే ప్రేయర్స్‌లో పెద్ద సంఖ్యలో సభ్యులు, ఆహూతులు

పాల్గొన్నారు. ఆ రోజు ఉదయం గం॥4-30 ని॥లకే స్త్రీ సభ్యులందరూ మాస్టర్ సి.వి.వి. గారి పటాన్ని, మండపాన్ని పూలతో మాస్టర్‌గారి పట్ల ఉన్న వారి వారి శ్రద్ధాభక్తులను మేళవించి వైభవంగా అలంకరించారు. సరిగ్గా 5.45 గం॥లకు సభ్యులు, ఆహూతులందరూ వారి వారి పేర్లను రిజిష్టర్‌లో నమోదు చేసుకుని, ప్రార్థనకు సంసిద్ధులై కూర్చున్నారు. 5.45 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు శ్రీ పురుషోత్తం గారు యోగ పద్ధతిని ఆహూతులకు వివరించిన తర్వాత 6 గం॥ల నుండి 6.45 గం॥లవరకూ ప్రేయరు జరిగినది. ఆ తర్వాత శ్రీ పురుషోత్తం గారు మేకాల్‌డే ప్రత్యేకతను, మాస్టర్ సి.వి.వి. గారి జీవిత విశేషాలను వివరించారు. చాలామంది సభ్యులు, యోగంలో వారు పొందిన అనుభవాలను, అనుభూతులను వివరించారు. సంస్థ కార్యదర్శి శ్రీ యోగానంద్ గారు కార్యక్రమానికి సంధానకర్తగా వ్యవహరించారు.

ఉదయం, సాయంత్రం 6 గంటల ప్రేయర్లతో పాటు ఉదయం 9 గం॥లకు, మధ్యాహ్నం 12.00 గం॥లకు ప్రత్యేక ప్రేయర్లు జరిగాయి.

ప్రసాద సేవనంతో ఆ రోజు కార్యక్రమం ముగిసినది.

– కె. పురుషోత్తం,
విజయవాడ.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 9

## థియరీ నోట్సు

### యోగ స్కూలు, ఒంగోలు

**వశిష్ఠ - భుసుండ**

ప్రతిసారి ప్రళయానంతరము, వీరిద్దరు కలిసికొంటూ ఉంటారు. మాస్టర్ గారు తాను, జనన మరణ భ్రమణము, ప్రళయము మహా ప్రళయము – వీటిని యోగము ద్వారా అధిగమించగలనని చెప్పిరి (యోగము సిద్ధించినపుడు). 'శక్తి'ని సృష్టించటమంటూ ఉండదు. శక్తిని ఒక ప్రత్యేక విధానములో ఉపయోగించటమే నేను చేస్తున్నది. ప్లెంటి ఆఫ్ ప్రాణా నుండి శక్తిని తెచ్చి, యోగ లక్ష్యము నెరవేరుటకు దానిని ఉపయోగించు చున్నాను. మన యోగానికి గృహస్థ జీవితము నిషిద్ధము కాదు. మనము ప్రాపంచిక ధర్మానికి విరుద్ధంగా జీవింపరాదు. సామాన్య మానవుని వలెనే జీవించాలి.

.....

జీసస్ క్రైస్ట్ ఒక వినూత్న ప్రయోగము ద్వారా, ఒకే జన్మలో, ఒక్కొక్క డిగ్రీకి ఒక్కొక్క జన్మచొప్పున, $360^0$ డిగ్రీలకు, 360 జన్మల కర్మను అనుభవించుటకు ప్రయత్నించెను. ఆయన బోధలు నిత్యసత్యములు. ఉదా॥ 1) మానవుని బాధించు వ్యాధులలో చిట్టచివరిది మృత్యువు. దానిని కూడా అధిగమించాలి.

2) విధివిధానములను గౌరవించవలెను. వాని జోలికి పోరాదు.

3) లౌకిక జీవితము, ఆధ్యాత్మిక జీవితము – ఈ రెండు ఒకదానికొకటి పూరకములు. విరుద్ధము కాదు. లౌకిక జీవితము గడుపుచునే గమ్యమును చేరాలి.

మనము సృష్టిలో ఉన్నాము కనుక సృష్టి ధర్మాలను పాటించాలి. కాని జీసస్ తరువాత కాలములో తానే సృష్టి నియమములను అనుసరించలేదు. ఫలితంగా జైలుపాలై శిలువ వేయబడ్డాడు. తాను మృత్యువును జయించితినని తలచెను కాని అలా జరుగలేదు. తన శక్తి సామర్థ్యములను ఎక్కువగా అంచనా వేసికొన్నాడు. చివరకు దైవము తనను ఉపేక్షించినాడని గ్రహించెను. మన యోగములో మాస్టర్ గారు తన కార్యక్రమమును, ప్రతిక్షణము అన్ని కోణములలో పరీక్షించిన తరువాతనే పురోగమించెను. ఎట్టి ప్రమాదమునకు తావీయలేదు. సర్వసంగ పరిత్యాగిగా జీవించటం వల్ల, జీసస్ తాను అనుకొన్న విధంగా $360^0$ పూర్ణ జీవితమును సాధించలేకపోయెను. కొన్ని డిగ్రీలను వదలివేయటం వల్లనే ఇలా జరిగింది. ఐతేనేమి, సృష్టిలో ఇంతవరకు ఒకే జీవితంలో అనేక జన్మల అనుభవమును గడించిన వారిలో జీసస్ ప్రథముడు. ఇది గొప్ప విషయము.

శక్తిని పొందటం అనేది నిజం కాదు. శక్తిని చేరటం అనేదే సరియైన భావన. ఉదాహరణకు కృష్ణానదిపై ఆనకట్ట కట్టాలంటే మనమే అక్కడకు పోవలసి ఉంటుంది.

'వ్యూ' (సంకల్పము) + అణువు (యాటం)



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 10

'వ్యూ' అనగా బ్రహ్మత్వమును (ఆది స్థితిని) అనుభవ పూర్వకముగా పొందటం.

మన యోగము ప్రకారము ఈ 'వ్యూ' సిద్ధించిన తరువాత, బహుశా పరిణామ క్రమంలో మరియొక 'వ్యూ' వర్కవుట్ అవుతుంది.

ఈ క్రింది భావనలను గురించి ఆలోచించండి.

1) ఏకత్వము – దాని చుట్టు త్రిమూర్తిత్వము (Unity surrounded by Trinity)

2) ఆది – దాని చుట్టూ కె$_1$, కె$_2$, కె$_3$ (ప్రథమ, ద్వితీయ, తృతీయ కుండలినులు) (Origin surrounded by $K_1$, $K_2$, $K_3$) (First, Second, Third Kundalini's)

3) ప్యూర్ మెమరి – దాని ఆవరించి మెమొరాండమ్

4) కేంద్రము – పరిధి (Centre - Circumference)

5) ట్రూత్ లెవెల్ – నిల్, నన్, లెస్, నాట్ లెవెల్స్

6) డిప్ లెవెల్ – డీప్ లెవెల్

వీటన్నింటిలో కూడ వర్కు చేస్తున్న ప్రిన్సిపుల్ ఒక్కటే. మాస్టర్‌గారు ఒకే ప్రిన్సిపుల్‌ను అనేక విధములుగా వర్కు చేస్తున్నాడని గ్రహించాలి.

**ఇనిషియేషన్ - డిప్లొమ పాయింట్**

ఈ నూతన యోగము మానవాళి కొరకై ఉద్దేశింపబడినది. మానవులు ఈ యోగము కొరకు ఏర్పడి ఉన్నారు. మానవాళి

అనగా భూమిపై నివసించు మానవులు మాత్రమే అని తలచరాదు. భూగోళమున కావల కూడా మానవరూపము లున్నవి. ట్రిపుల్ (త్రిమూర్తి) అను వారు కూడ ఒకే యూనిట్ (ఒక్కరు) గా పరిగణింపబడు మానవుడే. యోగము మానవుల కొరకు వారిని ఉద్ధరించటానికి వచ్చినపుడు, మానవులు యోగము చేయవలసిన అవసరమేమి? అను ప్రశ్న ఉదయి స్తుంది. శ్రమ పడుట కిష్టపడనివారు, ఇతరుల శ్రమ ఫలితాన్ని అనుభవించాలనుకొనేవారు కడదాకా వేచి యుండవలసినదే. కొందరు మహాత్ములు, ఆదిబ్రహ్మము సర్వమానవాళిని ఉద్ధరించటానికి చేయుచున్న ప్రయోగములో పాలుపంచుకొనుటకు భూమిపై అవతరించటానికి సిద్ధపడి ఉంటారు. యోగము కొరకు ఎంత శ్రమనైనా తీసికోవటానికి ముందుంటారు. ఊరక ఉపదేశం పొంది పోయేవారంతా ఇనిషియేషన్ పొందిన వారనుటకు వీలులేదు.

డిప్లొమా పాయింట్ ఏర్పాటైన తరువాత సాధకులు తాను సంకల్పించిన పని చేయటానికి ఉద్దేశింపబడతారో వారే నిజంగా ఇనిషియేషను పొందిన వారు. పై నుండి వచ్చు యాక్టివిటిని (కరుణా ప్రవాహమును) గ్రహించి, నిలవ ఉంచి, పంచటానికి (డిస్ట్రిబ్యూషన్ చేయటానికి) పూనుకొను క్షేత్రమే డిప్లొమా పాయింట్. అట్లు జరగనిచో (గ్రహించిన శక్తిని నిలవచేసికొనే సామర్థ్యము లేనిచో) ఆ యాక్టివిటి పొర్లిపోతుంది (లీకవుతుంది).



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 11

కనుక సాధకులు, మాస్టర్‌గారి కరుణను (శక్తిని) రిసీవ్ చేసికోవాలంటే అలా గ్రహించటానికి మనలో డిప్లొమా పాయింటు అనే గ్రాహక క్షేత్రముండాలి. మనకు వచ్చు 'ఫ్లో' (కరుణ లేక గ్రేస్)ను ఈ డిప్లొమా పాయింట్ అనే గ్రౌండ్ (క్షేత్రము) గ్రహించి, నిలవ ఉంచి, తరువాత మన శరీరము డెవలప్ కావటానికి, ఎప్పుడు, ఎక్కడ, దాని అవసరం కలుగుతుందో, అక్కడ దానిని పంపుతుంది (డిస్ట్రిబ్యూట్ చేస్తుంది). ఇనిషియేషన్ అనగా సాధకునిలో డిప్లొమా పాయింటును ఏర్పాటు చేయటమే. అనగా ఇనిషియేషన్ జరిగిన మరుక్షణము నుండి సాధకునిలో మాస్టర్ గారి కరుణను / ఫ్లోను / గ్రేస్‌ను రిసీవ్ చేసికొనే ప్రక్రియ మొదలగునని గ్రహించవలెను. మనము ప్రాక్టీస్ ప్రారంభింపగానే, లాకులు తీసి (అడ్డు తలుపులు) కాలువ నీటిని వదలినట్లు ఆయా సాధకుల శరీర పరిస్థితికి అనుగుణ్యముగా అవసరమైనంత మేర శక్తి విడుదలయగును. ఎటువంటి యాక్టివిటినైనను తీసికొని, నిలవచేసి (జాగ్రత్తపరచికొని) అవసరమైనపుడు డిస్ట్రిబ్యూషన్ చేయు డిప్లొమ పాయింట్‌ను స్థిరపరచుటయే 'ఇనిషియేషన్'. డిప్లొమ పాయింట్ ఎట్లు యేర్పడును, అది ఎట్లు స్థిరపరచబడును. ఎవరిచే ఈ పని నిర్వహింపబడును, (ఇనిషియేషన్ ఇవ్వటం) అనేవి నిర్ణయించేది మాస్టర్‌గారే. పైన చెప్పబడిన పనులను నిర్వహించుటకు, ఇతనిని (సాధకుని) బాగుచేసి, ఇతనిలో సెంటర్లు ఏర్పాటుచేసి, ఇతని వలన పని

చేయించుకోవలెనని సంకల్పించి, అట్టి పాయింటును ఏర్పరచ కల సత్తా కలిగి మానవ రూపముతోనున్న మహనీయులే 'ఇనిషియేషన్' ఇవ్వగలరు. వారే భూమిపై సెంటర్‌గా పని చేయుదురు. సెంటర్ ఫారమ్ అయిన తరువాత, అది (వారు) సర్కంఫరెన్సు (పరిధిని) యేర్పాటు చేసికొని యోగ కార్యక్రమ మును నిర్వహింతురు. ఇందులకు నీవు (సాధకుడు) సహకరించ వలెను. నేను (సెంటర్‌మేన్) నీ విషయంలో అసంతృప్తి చెందకూడదు. నీవును విషయమును తేలికగా తీసికొని, అంటే అంటనట్లుండరాదు. ఉత్సాహముగా పనిచేయవలెను. నీవు నేను సహకరించుకుంటూ పనిచేసికొంటూ పోతే, గ్లోబ్ ఫార్మేషన్ అనే ప్రక్రియ వేగవంతమగును. లేని ఎడల కార్యసిద్ధి ఆలస్యమగును. ఇద్దరి మధ్య సహకారము లేనిచో ఫలితము నిరాశాజనకముగా నుండును. ఈ మహత్కార్యమును నిర్వహించుటకు భూమిపై ఉన్నత వ్యక్తి కావలెను. హయ్యర్ లెవెల్స్‌లో నున్న మహోన్నతులు కూడా మానవ శరీరము లేకుండా సాధకులలో సెంటర్‌ను (డిప్లోమా పాయింట్) ఫిక్స్ చేయలేరు. కనుక మానవ రూపధారి యైన మహోన్నత వ్యక్తియే ఈ మహత్కార్యము (ఇనిషియేషన్) చేయ కలిగి యుండును.

ఒక సాధకునిలో డిప్లొమా పాయింటు ఏర్పడినదనుకొన్న వానిలో_సగం అసంతృప్తి యేర్పడినదని అనుకోవాలి. హాఫ్ కప్  ఏర్పడితేనే గాని డిప్లొమా పాయింట్ ఏర్పడదు.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 12

మనలో డిప్లొమా పాయింట్ ఉన్నదని ఎప్పుడు అనగలమో, అప్పుడే హాఫ్ కప్ (అర్ధగోళము ఏర్పడినదని అర్థము. హాఫ్ కప్ ఏర్పాటు కావాలంటే మొదట వృత్తములో మొదటి క్వార్టర్ (మొదటి నాల్గవ భాగము) ఏర్పడాలి. ఆ తరువాత రెండవ క్వార్టర్. తదుపరి మూడవ క్వార్టర్. ఇలా మూడు క్వార్టర్లు ఏర్పడిన తరువాతనే రెండు మూడు క్వార్టర్ల మధ్య డిప్లొమా పాయింట్ ఏర్పడును. నాల్గవ క్వార్టర్ కూడ పూర్తి ఐనపుడు ఫుల్ నాట్ లేక పరిధి అనేది పూర్తియగును.




డిప్లొమ పాయింట్

2, 3 క్వార్టర్ల మధ్య హాఫ్ కప్ ఫార్మేషన్ (డిప్లొమా పాయింట్ ఏర్పడును). ఇప్పుడు డిప్లొమా పాయింట్ వృత్తమునకు కేంద్ర మగును. దాని చుట్టూ ఈథర్ రూపములు, పరిధి ఏర్పడును. ఈ విధముగా ఏర్పడిన పరిధి కుండలిని యొక్క మొదటి కోటింగు లేక పొర. అనగా పరిధిలోనున్న గుండ్రని ప్రదేశము. ఇప్పుడు వృత్తాకార ప్రదేశము జడత్వమును వీడి యాక్టివ్‌గా

(క్రియాశీలముగా) మారును. ఈ యాక్టివిటి వలన ఇంకను పని జరుగుటకు అవకాశము ఏర్పడును. అందువలన నాల్గవ క్వార్టర్ ఏర్పడటము, నాట్ గ్రేడ్ (సున్న గ్రేడ్) ఒకటవ గ్రేడ్‌గా తరువాత టెన్స్ గ్రేడ్‌గా, అనగా సెంటిగ్రేడ్‌గా పెరిగి తారక స్థితికి చేరుచున్నది. జడత్వము (భృక్తము) తొలగి (రహితమై) యాక్టివిటి వలన గ్రేడ్స్ పెరిగి ఒకటి నుండి, 10వ గ్రేడ్‌కు ఆ తరువాత సెంటిగ్రేడ్ (నూరవ గ్రేడ్‌కు) పెరగటమే తారక స్థితిని పొందటం. ఇక్కడ ఒక విషయము గమనింప వలెను. ఈ విధంగా వృత్త మేర్పడినపుడు దానిలో రెండు హాఫ్ కప్పులు ఏర్పడుచున్నవి. వీనిలో ఒకటి హారిజాంటల్ ఫ్లో వలన (భూమికి సమాంతరముగా వచ్చు శక్తి ప్రవాహము) రెండవది వర్టికల్ ఫ్లో నిలువుగా ప్రవహించు శక్తి ప్రవాహము వలన ఏర్పడుచున్నవి. సెంటిగ్రేడ్ అనగా మార్కింగ్ (గుర్తింపు) నూరు వరకు పెరిగినదని అర్థము ఏదైనా నూరు డిగ్రీల వరకు పెరిగినదని చెప్పినపుడు, ఆ పెరుగుదల, సున్న 0 నుండి ఒకటి, రెండు మూడు ..... ఇలా పెరుగుతూ 100 డిగ్రీల వరకు పెరిగినదని గ్రహించవలెను. 0 జీరో (సున్న) అనేది కూడా ఒక గ్రేడ్. అది మధ్య స్థితియే గాని ప్రారంభ దశ కాదు. ఎందుకనగా ఆ స్థితికి ముందు మూడు స్థితులున్నవి. నిల్ (శూన్య స్థితి) నుండి మొదటి క్వార్టర్ (నాల్గవ వంతు లేక 1/4 నాట్ వరకు 1/4 నాట్ నుండి 1/2 నాట్ వరకు (రెండవ



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 13

క్వార్టర్) 1/2 నాట్ నుండి 3/4 నాట్ (మూడవ క్వార్టర్) అను స్థితులున్నవి. నాల్గవ క్వార్టర్ కూడా పూర్తి అయిన తరువాత వచ్చేదే ఫుల్ నాట్ లేక నిండు సున్న గ్రేడ్. ఈ పెరుగుదల నిల్ నుండి నాట్ వరకు జరుగును. ఆ తరువాత పెరుగుదల మరొక విధంగా ఉండును. అంటే 0 నుండి పెరుగుదల 1కి, 2కు, మూడుకు, తరువాత నాల్గుకు, ఇట్లు 9 వరకు వృద్ధి సాగిపోవును. దీని తరువాత ఇక నంబరు లేదు. జీరో (సున్న) నుండి 9వ గ్రేడ్ వరకు జరుగు పెరుగుదల వన్ గ్రేడ్ యాక్టివిటి 9 తరువాత రెండవ గ్రేడ్ యాక్టివిటి ప్రారంభమగును. ఫస్ట్ గ్రేడ్‌కు ప్రారంభం జీరో లేక సున్న అయినట్లే సెకండ్ గ్రేడ్‌కు ప్రారంభము 10. ఈ పది అనే సంఖ్యలో గల 1 - ఫస్ట్ గ్రేడ్ పూర్తి ఐనదని సూచగా, 0 (సున్న) రెండవ గ్రేడ్ ప్రారంభమగుచున్న విషయమును సూచించును. 11, 12, 13, 14, 15 అనునవి రెండవ గ్రేడ్ పెరుగుదల సూచికలు. ఈ పెరుగుదల 100ను చేరినపుడు దానిని టెన్స్ గ్రేడ్ అందురు. అనగా 10 నుండి 100 వరకు గ్రేడ్ 10 రెట్లు పెరిగినది అని అర్థము. ఈ విధమైన వృద్ధి (రెయిసింగ్) 0 సున్నకు పెరుగుదల దిశలోని వృద్ధి. తరుగుదల దిశలో 0, 3/4 నాట్, 1/2 నాట్, 1/4 నాట్, నిల్ నాట్ అనేవి వివిధమైన స్థితులు. అనగా నాట్ (జీరో లేక సున్న) పెరుగుచూ పోయిన సెంటిగ్రేడ్‌కు, తరుగుచూ పోయిన "నిల్"కు

చేరును. ఆదర్శప్రాయమైన పరిస్థితులేర్పడినప్పుడే, డిప్లొమా పాయింట్ ఏర్పడును.

డిప్లొమా పాయింట్ ఏర్పడినప్పుడు అతడు నిత్యసత్యము. వాని ముఖతః ఏది వస్తే అది జరిగి తీరుతుంది. ఆదర్శ ప్రాయమైన స్థితిలో డిప్లొమా పాయింటు ఫార్మేషన్‌కు కొంత టైము పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితులలో ఆలస్యము జరుగుటకు అవకాశమున్నది. ఇంకా కొంత టైము పడుతుందని కుంభకోణం మాస్టర్‌గారు చెప్పినారు. హోదా, అనుకూలత, కష్ట నష్టములు – వీనిని ఏమాత్రము లెక్కచేయక, చెప్పబడిన విధానములో సాధన చేస్తే, 10 సంవత్సరములు పడుతుంది. ఏ లోపము లేకుండా వారు చెప్పిన పద్ధతిలో సక్రమముగా ఎవరు సాధన చేయకలుగుచున్నారు? ఆ రోజులలో మేము (మీడియమ్స్) ప్రతిఘటిస్తూ ఉండేవాళ్లము. దెబ్బలు తిన్న తరువాత కదా (కష్టములు అనుభవములోనికి వస్తేనే) సమర్పణ భావమనేది కుదురుకునేది. మాస్టర్ – సాధకుల బంధము భార్యాభర్తల మధ్య గల మంగళసూత్ర బంధము లాంటిది. దానిని తెంచి వేయటం కుదరదు. ఇష్టమున్నా లేకపోయినా పని జరిగిపోతుంటుంది. నీవు సహకరిస్తేనా (మాస్టర్‌గారి) పని సులభము. ప్రతిఘటన వలన నా పని కష్టమవుతుంది. భారమౌతుంది.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 14

## PRACTICE

**- J. Narayana Murthy**

(Contd. from No. 3 - 07)

**How the system works ?**

A system is a spring like thing of 10 Hiddenoess of the 10 forces. Each force encircles and dips into the Hiddence and raises again from the Hiddence to take another rotation.

All these levels are not concentric.

They are vertical to each other as in a spring.

From one Hiddence to the next level of Hiddence there is only Hiddence circumirenge side ways action. The side ways action will give little impact to the next Hiddence but not the total full vibrational energy of the memory. Direct vertical connection is to be arranged by practice to cleance the total system to work with full capacity of the memory action in between the adjacent hiddences.



**What is working of the process :**

Every one till that there is working in the system while in practice. Let us discuss about this.

The working in practice is the action of the system and elimination of impurities to stand as, itself. The working is as follows. The elimination is by so many ways. Some of them are

**1) Throwing :** By inhalation and exhalation it in hales the outer of the tines and exhales the impurities into its outer. It never inhales what it exhales.

**2) Sideways :** The system rejects the impurities by sweatting, by throwing light outside, by producing sound, by sneezing, by yawning and by throwing air of the level into the next lower level.

**3) Solvedoes :** The defect rectification is working. Any defect in the system will be rectified by process working.

**4) Dropping :** By return and urination in every level Kundalini the outer of the memory which retorts the vibrations of the memory, the kundalini will act as rectum of the system.

**5) By vehicle action :** The pituitary receives the higher level force vertically and throws horizontally to the next level to throw the air to the next level.

6) Realising and revealising plane by plane.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 15

7) Kindling and activating the inner levels by dip deep divide workings by sound and light producing and emitting.

The observation of the above things will stop after practice is over. No medicine can stop or cure the working results. They themselves cease after completion of the working.

There are two types of Prana receiving.

1) Horizontal receiving Prana

2) Vertical receiving Prana

**1) Horizontal receiving Prana** means the system receiving the Prana by the action of the surface, through activation of the botany, dynamo and motor and by activation of nerve function in the system. All these will be activated by the plants pyston work and individuals systems piston work. All these functions will be increased whenever any planet come coaxial with that of the individual system. Because of the revolution and resolution of the each system in the cosmos, the prana inflow is regulated in every individual system. The maximum in flow to the earth atmosphere will be at the time of 6 a.m. and 6 p.m. At this time both sun and earth are coaxial. So we do G.P. at this time.

**2) Vertical receiving Prana :** We receive prana direct from our matter (memory) of the system not from the planetary influence. This type of prana receiving will be activated when the axis of the individual system is co-axial with that sun i.e., the sun of the planetary system and the sun of the individual system and the kundalini of the individual system are in one line. This will happen at the time of 12 o' clock noon and 12 o'clock midnight. There is another time due to rotation and revolution. i.e., Lagna coincidence. Vertical receiving with-in the system also is there i.e., all the 10 pillars or some of the ten pillars of the system are in co-axial. గ్రహ కూటములాగా memory లు అన్ని ఒకే రాశిలోనికి ఒకే లైనులోనికి వచ్చినప్పుడు జరుగుతుంది. By converging the forces in the system, the memory radiation. Converging the forces in the system, the memory radiation of the lower level can pearce into the next level and gradually can reach the central memory of the system and there by we can receive vertical flow of the central system and there by we can receive vertical flow of the central memory radiation by practice.

In both the ways received prana with vertical prana or Horizontal prana when focused on the impurity of the system by directing the prana through



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 16

voice of the dip force (Names that are given by Master C.V.V.) we can eliminate the impurity of the system.

To eliminate the impurities that are formed due to the condensation of the planetary forces in our system, we require both the planetary forces and self force. So we must practice G.P. and meridian practice regularly. i.e., why there is a condition that we must not do the courses without doing G.P.

In group practice one person will utter the name and the others will here the name and repeat the name internally without producing any sound out wordly. The person who first utters the name, before uttering, he must make a sankalpam as "O my master, it is thy voice coming in and through my system with thy grace and thy working and contemplate inwordly for sometime and them he can deliver the name.

By this process, he will throw the voice along with the force of his master through the hiddence of the projecting level. with this the voice coming out will contain the force and the heat of hiddence. While hearing the voice by the other individuals system in that level by phonetic vibrations. In this way the total member of the group will be vibrated and then

reach to the first person. In this way it will make a big square or circle. This big square continuously will draw and distribute the prana, the heat to all the sadhakas. If he is not able to distribute he will become weak. If there is no receiving or receiving come to an end it will retort and the projector will have a jurk. If the projection is at very grocer level there wont be any result in the receptor and will have the practice at their own levels and this will not give any impact to the persons involved.

In the group practice, the group will mediate the prana through out the square of its rounding and the prana thrown out will be sufficient for the square of the persons that participating in the group practice.

i.e., if

4 members practised in group it will throw the prana that required for 16 persons.

10 members practised in group it will throw the prana that required for 100 persons.

1000 members practised in group it will throw the prana that required for 1000 000 persons.

This group practice is more useful to the periphery to work out the sankalpam for universal benefit.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 17

# APPEAL

## CORPUS FUND FOR YOGA JOURNAL

**యోగా జర్నలు మూలనిధికి విరాళములకై విజ్ఞప్తి**

యోగా జర్నలు మనుగడకు మూలనిధికై విరాళములను అభ్యర్థించు విషయము మీరెరుగనిది కాదు. ఇంతవరకు విరాళములిచ్చిన దాతల వివరములు ఈ విధముగా నున్నవి. ఈ విరాళముల నెలసరి ఆదాయముతో జర్నలు ప్రచురణ కొనసాగించవలెనని సంకల్పము. జర్నలు ప్రచురణ ఆగిన మీరిచ్చిన విరాళము తిరిగి మీకు ఇవ్వబడును. ఎవరు మీకు తిరిగి ఆ ధనమును చెల్లించగలరో తెలియచేస్తూ మీకు విరాళము రశీదు తరువాత పంపబడును. మీ అందరి సహకారముతో మా లక్ష్యమును నెరవేర్చమని మాస్టరు గారిని ప్రార్థిస్తున్నాము.

1. Miss V. Vimala, Hyderabad, రూ. 400-00
2. Miss Dr. Kalyani, Vijayawada, రూ. 1,116-00
3. Sri P.V.D. Guptha, Guntur, రూ. 20,000-00
4. Sri Aki Ramakrishnaiah, Piduguralla, రూ. 1,000-00
5. Sri K. Rangacharyulu, Guntur, రూ. 5,000-00
6. Smt. A. Umasumedha, Hyderabad, రూ. 1,116-00

7. Sri Ch. Satyanarayana, Khammam, రూ. 1,000-00
8. Sri P. Bhavannarayana, Khammam, రూ. 500-00
9. Sri S. Kalavardhan, Guntur, రూ. 5,000-00
10. Sri P. Subha Rao, Kavali, రూ. 1,000-00
11. Sri D. Srinivasa Rao and Friends, C/o. R.K. Murthy, Hyderabad, రూ. 3,000-00
12. Sri P. Sudarshana Reddy, Hyderabad, రూ. 500-00
13. Sri N. Hanumantha Rao, Hyderabad, రూ. 1,116-00
14. Sri Challapalli Srinivasa Rao, Guntur, రూ. 500-00
15. Sri K.V. Sambaiah, Guntur, రూ. 500-00
16. Sri K. Balasubramanyam, Vijayawada, రూ. 1,000-00
17. Sri R. Sambasiva Rao, Vijayawada, రూ. 1,000-00
18. Smt. K. Parvathi, W/o. K.L.Reddy, Vijayawada, రూ. 1,010-00



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 18

19. Sri S.V. Subbaiah, Guntur, రూ. 5,000-00
20. Sri V. Chandramouleswara Rao, Khammam, రూ. 1,000-00
21. Sri P. Durga Prasad, Jujhavaram, రూ. 3,000-00
22. Sri P.V. Narasimha Rao, Guntur, రూ. 500-00
23. Sri D. Nageswara Rao, Hyderabad. C/o. Sri P.V. Narasimha Rao, Guntur, రూ. 500.00
24. Sri G.V.S. Reddy, S/o. G.V.Reddy, VJA, రూ. 5,000.00
25. Smt. D. Sundaramma, Guntur, రూ. 400-00
26. Sri P.Kedareswara Rao, Guntur, రూ. 2,500.00
27. కొందరు అజ్ఞాత యోగమిత్రులు, రూ. 48,804-00
28. Sri J. Narayana Murthy, Piduguralla, రూ. 5000.00
29. Smt. M. Lakshmi, Hyderabad, రూ. 1,000-00
30. శ్రీమతి చల్లపల్లి లలిత, W/o. సి.యస్.యన్.మూర్తి, పండరిపురం, గుంటూరు. రూ. 2,000.00
31. Y. Anand, New Delhi. Rs.500-00.
32. N. Vijaya Kumar, Tenali. Rs. 1,116-00
33. A.A. Rama Sarma, Narasaraopet, Rs. 500.00
34. M. Venkateswara Rao, Narasaraopet, Rs.500.00
35. K. Narasimhachary, Secunderabad. Rs.1,150.00

## మాస్టర్ సి.వి.వి. భృక్తరహిత తారక రాజయోగ సహస్ర సాధక ప్రార్థనా సమావేశం - 2007

### ఆహ్వాన పత్రిక

**వేదిక :**

శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి కళ్యాణ మంటపము
బసవన గుడి (దొడ్డ గణేశ గుడి ఆవరణలో), నెం. 235,
బుల్ టెంపుల్ రోడ్, బెంగుళూరు - 560 004.
ఫోన్ : 080-22427851, 26916848

**తేదీలు :**

6-10-2007 శనివారం మరియు 7-10-2007 ఆదివారం

**ఆహ్వానించువారు :**

మాస్టర్ సి.వి.వి. యోగ సెంటర్
'మాస్టర్ కృప', డో.నెం. 2298ఎ, 2వ మెయిన్, H.A.L.
3వ స్టేజి, బి.డి.ఎ. లే-అవుట్, బెంగుళూరు - 560 017.
సెంట్రల్ లోటస్ కాంగ్రిగేషన్ కమిటి
# 2, డబీర్ ఈస్ట్ స్ట్రీట్, కుంభకోణం - 612 001.

ప్రియమైన యోగ మిత్రులారా!

2007 లోటస్ ప్రార్థనా సమావేశం అక్టోబర్ 6, 7 తేదీలలో శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి కళ్యాణ మంటపం, బసవనగుడి రోడ్, బెంగుళూరులో జరుపబడుచున్నదని తెలియ జేయుటకు సంతోషించుచున్నాము.



C.V.V. (August).p65 19 Shreesai Graphics Finals

మాస్టర్ సి.వి.వి.యోగ సాధకులందరూ ఈ ప్రార్థనా సమావేశములో పాల్గొని మాస్టరు గారి కృపకు పాత్రులగుదురు గాక!

సూచన :

1) ఆర్.టి.సి. మెయిన్ బస్టాండ్ (కెంపెగౌడ బస్ టెర్మినల్) మరియు రైల్వే స్టేషన్ల నుండి కళ్యాణ మంటపము దాదాపు 5 కి.మీ. దూరంలో వుంది. రైల్వేస్టేషన్ మరియు మెయిన్ బస్టాండ్‌కు సమీపంలోనే సిటి బస్ టెర్మినల్ వుంది. సిటి బస్ టెర్మినల్ ఫ్లాట్‌ఫారం నెం.9 మరియు 10 నుండి బస్సు నెం. 36, 36ఎ, 43, 43ఎ, 43ఇ, 43ఎఫ్, 45, 45ఎఫ్ బయలుదేరి శ్రీ రామకృష్ణ మఠం స్టాపులో గానీ లేదా గనేశ భవన్ స్టాపులో గానీ దిగినచో 5 ని॥ల నడక. ఆటోలో వచ్చేటట్లయితే మెయిన్ బస్టాండ్ నుండి గానీ రైల్వేస్టేషన్ నుండి గానీ (చామరాజ్‌పేట మీదుగా) దాదాపు రూ. 45/- అగును.

2) కళ్యాణ మంటపములో ఆహ్వాన కేంద్రం 6-10-2007 శనివారం ఉ॥ 10 గం॥ల నుండి పనిచేయును.

3) సాధకులకు కళ్యాణ మంటపములో వసతి 6-10-2007 శనివారం ఉ॥ 6 గం॥ల నుండి 7-10-2007 ఆదివారం రాత్రి 10 గం॥ల వరకు ఏర్పాటు చేయడమైనది.

4) ప్రత్యేక హోటల్ వసతి మరియు సమావేశ సంబంధిత సహాయం కావలసినవారు క్రింది వారిని సంప్రదించవచ్చును.

కళ్యాణ మంటపము నుండి దాదాపు 2 లేక 3 కి.మీ. దూరంలో వుండు హోటల్స్ నందు వసతి ఏర్పాటు చేయబడును. సింగిల్ బెడ్‌రూము దాదాపు రూ.400/- మరియు డబుల్ బెడ్‌రూము దాదాపు రూ.500/- అగును. హోటల్ వసతి కావలసినవారు క్రింది వారికి తెలిపి, సెప్టెంబర్ 15వ తేదీలోపు వసతి ఖర్చులకు అగు మొత్తాన్ని డి.డి. రూపంలో పంపిన యెడల ఏర్పాటు చేయబడును.

సి.ఎస్.జయకుమార్ : 080 - 25260365, 0-98454 88206

సి.ఎస్.శ్రీనివాస్ : 0-93428 90055

సి.ఎస్.వెంకట్రామన్ : 080 - 23222044, 0-99029 00117

సి.జి. మణిప్రకాష్ : 080-23577596, 0-98458 51301

ఎ. శ్రీనివాసులు : 080 - 65306929, 0-98803 83829

5) ఈ లోటస్ ప్రార్థనల సందర్భంగా ప్రసంగించదలచిన సాధకులు తాము మాట్లాడదలచిన యోగ విషయం, ప్రసంగ కాలం తదితర వివరములు సెప్టెంబర్ 25 తేదీలోపు బెంగుళూరు, శ్రీ సి.ఎస్.జయకుమార్ గారికి లిఖితపూర్వకంగా పంపిన యెడల కార్యక్రమ అనుకూలత బట్టి సమయం కేటాయించబడును. ప్రసంగం యొక్క వ్రాత ప్రతిని 4-10-2007 తేదీలోపు అందజేయవలెను. యిందులో లోకల్ లోటస్ కమిటీదే తుది నిర్ణయం.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 20

## యోగ న్యూస్ లెటర్ నెం. 2

తేది. 7-7-2007

ప్రియమైన యోగ మిత్రులారా!

మన యోగ సాధనలోనే కాకుండా దైనందిన జీవితంలో కూడా మాస్టర్ గారి డైరెక్టు గైడెన్స్ ఆవశ్యకతను దృష్టిలో వుంచుకొని ఈ క్రింది ప్రేయర్‌ను రూపొందించాను. యోగ మిత్రులందరూ ఈ ప్రేయరును ప్రాక్టీసు చేసి, మనకందరికీ సరియైన దిశానిర్దేశం చేయగల ఎం.టి.ఎ. లెవల్‌ను త్వరితగతిన కార్యరూపంలోకి తేవడానికి దోహదపడవలసిందిగా కోరుతున్నాము.

ప్రార్థన : మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్. మాస్టర్ మీరు ఇపుడు మహాత్ముల స్థాయిలో వున్నారు. మీ యోగ సాధకులమైన మేము డైరెక్టు గైడెన్స్ అందుకోలేక అంధకారంలో కొట్టుమిట్టాడు తున్నాము. మా యందు దయ యుంచి ఎవ్వరేని ఒక మహాత్మను అంకిత భావంతో సాధన చేయుచున్న ఎవ్వరేని ఒక సాధకునిలో ప్రవేశింపజేసి వారి ద్వారా మమ్ములను సరైన మార్గములో నడిపించి, మా సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడవలసిందిగా ప్రార్థించుచున్నాము. మహానుభావా! మా యందు దయ యుంచి మా ఈ ప్రార్థనను మన్నించి మా యోగాభివృద్ధికి సహాయపడ వలసిందిగా వేడుకొనుచున్నాము.

మాస్టర్ గారు మనలను మనలో నుండే నడిపించుచున్న విషయం వాస్తవమైనప్పటికీ మహాత్ములు ప్రత్యక్షంగా మన మధ్య వుండి మనలను లీడ్ చేయడం మనకందరకూ మార్గదర్శకంగా వుంటుంది.

'MTA Instructions and Advises to Master and Pupil' అను పుస్తకం యొక్క తెలుగు అనువాదం ముద్రణలో వుంది. రూ.100/-లకు ఒక కాపి చొప్పున ఈ 2007 లోటస్ కాంగ్రిగేషన్‌లో అందరికీ అందుబాటులో వుంచగలము.

ప్రియమైన యోగ మిత్రులారా!

మన యోగమిప్పుడు 97వ సంవత్సరంలో వుంది. 2010 సంవత్సరానికి శత జయంతి జరుపుకోబోతున్నాము. 'ఇన్ని దశాబ్దాల సాధన తర్వాత మనం సాధించింది ఏమిటి అని సుదీర్ఘాలోచన చేసుకుంటే పెద్దగా చెప్పడానికి ఏమైనా వుందా?' అని అనుమానం కలుగుతోంది. మన యోగాన్ని సక్రమంగా సాధన చేయటం ద్వారా అన్ని సిద్ధులు సాధించవచ్చని మాస్టర్ గారు వాగ్దానం చేశారు. అయితే మనలో ఎవ్వరైనా ఏదేని ఒక్క సిద్ధిని సాధించినట్లు ఎరుగుదుమా? అద్భుతాలు చేయడం, విచిత్రమైన రోగాలు నయం చేయడం విన్నాముగాని సిద్ధులు సాధించడం నేనైతే వినలేదు.

దీనికి కారణం ఏమిటి? మనం తప్పు ఎక్కడ చేస్తున్నాము? అనే విషయాల గురించి తప్పక ఆలోచించి తగిన సమాధానాలు కనుక్కోవటం మనమందరం ప్రయత్నించాలి అని నా విన్నపం.



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 21

మన యోగ లక్ష్యం ఏమిటి? బ్రహ్మ సాక్షాత్కారమా? ఆత్మ సాక్షాత్కారమా? లేక స్థూలదేహ శాశ్వతత్వ సిద్ధియా? ఇందులకు మనం నిత్యమూ చేసే జనరల్ ప్రేయరు సరిపోతుందా? లేక ప్రత్యేక ప్రార్థనలు లేక కోర్సులు చేయవలసిన అవసరం ఎంతవరకు వుంది? అయితే వాటిని ప్రాక్టీసు చేయటం ఎలా? ఎన్నో దశాబ్దాల సాధన తర్వాత స్థూలం విడిచి వెళ్లిన మన సీనియర్ యోగ మిత్రుల గురించి మీ అభిప్రాయం ఏమిటి? వారు ఇప్పుడు ఎక్కడ వున్నారు?

మన యోగ సీనియర్ సాధకులకు వివిధ యోగా కేంద్ర నిర్వాహకులకు నా విన్నపమిదే. మీ మీ కేంద్రాలలో మీ సభ్యులను ఉత్తేజపరచి ఈ విషయాలను చర్చించి మీ నిర్ణయాలను 2007 కాంగ్రిగేషను సందర్భంగా అందరి ముందుంచవలసిందిగా కోరుతున్నాము. మనందరి అభిప్రాయాలను, ఆలోచనలను క్రోడీకరించి మనందరి అభివృద్ధిని యోగ ఉన్నతిని వేగిరపరచడానికి కృషి చేద్దాం.

ప్రియ మిత్రులారా! మన లక్ష్యం గురించి ఒక స్పష్టమైన అవగాహన, దాన్ని సాధించే విధానం తెలియనిదే అభివృద్ధిని సాధించలేము. ఈ విషయాలన్నీ వినమ్రతతో మీ ముందుంచుతున్నాను. నా ఆలోచనల్లో ఏవైనా తప్పులున్నచో క్షమార్హుడను.

**స్వచ్ఛత :** మాస్టరు గారు 1918వ సం॥లో పిల్లర్ టెస్టు నిర్వహిస్తూ సాధకులు తమ మానసిక మరియు దైనందిన స్వచ్ఛత గురించి తగినంత శ్రద్ధ వహించటంలేదని విస్పష్టంగా చెప్పారు. కామ, క్రోధ, లోభ, మద మాత్సర్యాలను, ఈర్ష్య, అసూయ, ద్వేషాలను త్యజించినగాని అభివృద్ధి సాధ్యంకాదని తెలిపారు. అయిననూ నేటికీ మన యోగ సాధకులు తమ మానసిక సంస్కృతి మెరుగుపరచుకోవటంపై అనాసక్తిగా వున్నారు. మానసిక స్వచ్ఛతలేనిదే కుండలినిని బోరు చేయడం సాధ్యం కాదని ఎం.టి.ఎ.గారు చెప్పి యున్నారు.

కార్పస్ ఫండ్ : కుంభకోణం యోగ స్కూలు మరియు భవనము నిర్వహణ ఖర్చుల కోసం రూ.20 లక్షలతో ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయదలచి గత సంవత్సరం మేము చేసిన విన్నపానికి కొంతమంది సాధకులు ముందుకు వచ్చి విరాళాలు పంపారు. ఈ విధంగా ఇప్పటివరకు రూ. 2.5 లక్షలు సమకూరినవి. ఈ మొత్తాన్ని 3 సం॥లకు బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేశాము.విడతలుగా విరాళాలు పంపే సాధకులకు వ్యక్తిగతంగా తదుపరి విడత మొత్తాలకై ఉత్తరాలు వ్రాయడం లేదు. వారి వారి అనుకూలసారంగా విరాళాల్ని పంపవలసిందిగా కోరుతున్నాము.

యోగంలో చేరేటప్పుడు మనల్ని మనం మాస్టర్ గారికి సంపూర్ణంగా అధీనపరుస్తూ వాగ్దానం చేశాము. అంటే మన



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 22

ఐశ్వర్యం కూడా అన్నమాట. మన యోగ సాధకులు అందరూ వారి ఐశ్వర్యంలో వెయ్యవ వంతు ఇచ్చినా మనమనుకున్న కార్పస్ ఫండ్ మొత్తాన్ని క్షణాల్లో సమకూర్చుకోగలము. కానీ మన సంపూర్ణ శరణాగతి అంతా మటల్లోనే, చేతల్లో లేదు. మీకు ధర్మమని తోచినది చేయమని కోరుతున్నాము. ధనము, ఐశ్వర్యముపై వ్యామోహాన్ని త్యజిస్తే గానీ యోగాభివృద్ధి సాధ్యపడదు.

స్థూల శాశ్వతత్వాన్ని కోరుకునే మనం, మన యోగా స్కూలును కనీసం అంత దాకా కాపాడుకోవడం మన కర్తవ్యం కాదా? మన యోగ లక్ష్యం సమస్త మానవాళి యొక్క ఆధ్యాత్మిక అభ్యున్నతియే కదా? అలాంటప్పుడు యోగా స్కూలు యొక్క బాగోగులు చూడడం మనందరి బాధ్యత కాదా? తగిన విధంగా స్పందించడం మన ధర్మం. ఆలోచించండి.

మాస్టర్ గారి సేవలో...

ఎ.షణ్ముగం

## M.T.A. LETTERS

The souls which are in the passage of moving with an idea of rateable distribution to work in the mental, you may give command to thrust in the same, as per vide, it will stop to show you pleasantness in the action of movements in the passage of Buddhic touch. If you show your solemnity in that

line as that, you will give suit fittings to make an enquiry with them, so as to stop considering my theory of theoritical proofs and practical senses it will stop to work in the mental. And, if the soul be in the Buddhic line, it may also stop, if the work be not fulfilled in that plane, and for the fulfilment it will stop, considering his above circumstances in other lines. The stoppage of Kundalini will stop at once no sooner you give that bidding than it determines to go and to touch the another path. And if the cage be in the solitude to provide himself in the solitude, way to move and work close by Divinity. You will consider that line and you will stop. Excuse me for further informations.

M.T.A.

As for the ring worm cure, the medium is advised to adopt Zinc table which is force. For the present. Taking special cold bath in morning time before your practise on any account you will see the cure.

M.T.A.

11-12-10.

11.10 p.m.

The Buddhic plane touch information to discuss in the matter of practising in the case, if he be in that evolution of reaching the goal limits, he will be admitted to live in the physical plane.

And if he determines himself to with the same evolution providing himself, as that his foreign



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 23

modes will work acording to my plan i.e., with this theory of practise. And if the case be with the same mode devoting the person himself to work in the astral touch, information to spoil this wooden constructed building he cannot pick out information with the aid of the same controlled powers. It is however seldom to the appearance and however he will be working with the astral touch, but neither he will be able to pick out informations like this. Because he is a self cultured thought power acts to reach the goal and the practitioner will be half finished in that line.

But to consider the points, whether he is crossed the mental plane or not. But however it means to say, that the soul will be acting him to lead him to the higher manners. On any account he will have to take caution to go to other cage.

This case will be rare and seldom to be occassional to say, that he will be acting knowing himself all.

But except we to adopt this further special none is there to note to them, But the direction will be to go to other body.

But not except this.

Secret.

M.T.A.

Unless and until the practitioner be in the mental touch or buddhic touch to lead his manners to

touch this physical body and unless and until the practitioner be practising in this direct mood of creating one line of direct current, the practitioner cannot touch the physical plane ; so the mental touch or the buddhic touch cannot be permitted to have a touch with the physical. So the depending words will be to them to the astral bodies combined, with the souls of invisible to the eye sights. So, it must be so. Cannot be admitted to stop here. But for the same utilisation, the Brahmin say, hindus are permitted and in the same I say now once more that this Society will gain that opportunity to win it except I (Hindu) none is empowered to do that, as I being the same practitioner in that. Consider once more that I am a Brahmin who is specially advised by Aryan Vidanta i.e., point one to go and work and to develope this line to limit to them. So, the creator will direct current should succeed the same, I have found out how to work. So this is the same, as it now stands here.

M.T.A.
Kumbakonam,
12-12-10.

9 P.M.

This is the only word for all your querries, but none could be answered except this. If the atten-



C.V.V. (August).p65 Shreesai Graphics Finals 24

dance be paid in the Society mediums' that soul can be commanded to act up as per your desire i.e., in higher cultured powers to work in this line with you. If the soul be non-concerned, you may give remedy for the present to await, say for some fixed period. If the soul be reluctant to the human bodyi.e., Widow, oldage, something more making reluctants, you better give them cautions to cage them in another souls. But the cage cannot be given to you to refer all those references. If you question such of the facts in this section i.e., like this, on anything more, I cannot give you further. I have not seen such discussions uptil now, for which it should be excused. But others cannot be revealed as the sections bringing the divine plan.

M.T.A.



ది. 28-8-2007 శతాబ్ది స్మారిక ఆవిష్కరణ సభలో ఒక భాగము